

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 202. ఎడిటర్: సింగిడి అమృత్ తెలంగాణ బుధవారం.30.04.2025 పేజీలు :8, వెల:రూ.2.00


## లక్ష దాటేసిన బంగారం ధర

న్యూఢిల్లీ :అమృత్ తెలంగాణ: బంగారం ధరలు రాకెట్‌లా దూసుకుపోతున్నాయి. తులం బంగారం రూ. 1 లక్ష దాటేసింది. గ్రాము ధర రూ. 10,000 పైమాటే. గుడ్‌రిటర్న్ సమాచారం మేరకు మంగళవారం హైదరాబాద్‌లో ఒక్క గ్రాముపై రూ. 300 పెరిగి రూ. 10,135గా పలికింది. అంతర్జాతీయంగా ఔన్సు లేదా 31.10 గ్రాముల బంగారం ధర 3,467 డాలర్లకు చేరింది. న్యూఢిల్లీ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల స్వచ్ఛత కలిగిన 10 గ్రాముల బంగారంపై రూ. 3,000 పెరిగి రూ. 1,01,500గా నమోదయ్యింది. 22 క్యారెట్ల స్వచ్ఛత కలిగిన బంగారంపై రూ. 2,750 పెరిగి రూ. 93,050గా చోటు చేసుకుంది. హైదరాబాద్‌లో 24 క్యారెట్ల ధర రూ. 1,01,350గా, 22 క్యారెట్ల ధర రూ. 92,900గా పలికింది. ట్రంప్ టారిఫ్‌లకు తోడు అమెరికా ఆర్థిక వ్యవస్థ మందగించనుందన్న సంకేతాలు బంగారం ధరలకు ఆజ్యం పోస్తోన్నాయి.



## అక్షయ తృతీయ మేడే శుభాకాంక్షలు మీ మాజీ ఎమ్మెల్యే జి విట్టల్ రెడ్డి ముధోల్ నియోజకవర్గం

ముధోల్ నియోజకవర్గం ప్రజలకు శ్రేయోభిలాషులకు అమృత్ తెలంగాణ పత్రిక ప్రజలకు వారధిగా నిలుస్తూ మునుముందు ఈటువంటి వార్షికోత్సవములను ఘనంగా జరుపుకోవాలని మొదటి వార్షికోత్సవం జరుపుకుంటున్న సందర్భంతోపాటు పత్రిక వార్షికోత్సవం అక్షయ తృతీయ మేడే శు భాకాంక్షలు మీ మాజీ ఎమ్మెల్యే జి విట్టల్ రెడ్డి ముధోల్ నియోజకవర్గ



మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి ముధోల్ నియోజకవర్గం








# పట్టణాల్లో చెరువుల సుందరీకరణ

## అమృత్ 2.0 పథకం కింద అభివృద్ధి పనులకు టెండర్

అమృత్ తెలంగాణ ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో

పట్టణాల్లో మురుగు నీటికి ఆవాసా లుగా మారిన లుగా మారిన చెరువులను సందరీకరించాలని మారిన చెరువులను సుందరీకరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని 11 బల్దియాలలోని చెరువులను పనరుద్దరించనున్నారు. అమృత్ 2.0 పథకం కింద ప్రజారోగ్య మున్సిపల్ ఇంజినీరింగ్ శాఖ అధ్వర్యంలో పనులు చేపట్టనున్నారు డీటెయిల్డ్ ప్రాజెక్టు రిపోర్టు (డీపీ ఆర్) ను ప్రభుత్వానికి పంపగా ఆమోదించింది ప్రస్తుతం పనులు టెండర్ దశలో ఉన్నాయి. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాతో పాటు కరీంనగర్, వరంగల్, ఖమ్మంలోని చెరువుల సుందరి కరణ పనులన్నింటిని ఒకే ప్యాకేజీగా చేయడంతో ఒకే గుత్తేదారు కంపెనీ పనులు దక్కించుకోనుంది.

### అహ్లాదకరంగా తీర్చిదిద్దేలా

పట్టణాల్లో ప్రస్తుతం చెరువులుజీమకళను కోల్పోయి అధ్వానంగా మారాయి, గుర్రపుడెక్క పెరిగి మురుగు కాలువల నుంచి వచ్చే నీరు చేరడంతో చెరువు పరిసరాలు కంపు పడుతున్నాయి. గతంలో మిని ట్యాంక్ కింద అభివృద్ధి చేయాలని ఆశించినా ప్రగతి కనిపించలేదు అమృత్ 2.0 పథకం కింద కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు సంయుక్తంగా బల్దియాలోని చెరువుల సుందరి కరణకునిధులు మంజురు చేశాయి చేరువు కట్టను బలోపేతం చేయడం మురుగు చెరువులో కలవకుండా మళ్ళించడం, చెరువు పరిసరాలను ఆహ్లాదకరంగా తీర్చిదిద్దడం వంటి పనులు చేయనున్నారు. టెండరు ప్రక్రియ పూర్తి చేసి గుత్తేదారుతో ఒప్పందం చేసుకుని పనులు ప్రారంభం కావాలంటే మరో రెండు మూడు నెలలు పట్టే అవకాశాలున్నాయి



| బల్దియా నిధులు రూ॥ కోట్లతో | |
|---|---|
| ఆదిలాబాద్ | 2.22 |
| భైంసా | 1.49 |
| ఖానాపూర్ | 0.80 |
| నిర్మల్ | 2.22 |
| మంచిర్యాల | 1.40 |
| లక్షెటిపేట | 2.22 |
| నస్పూర్ | 2.24 |
| బెల్లంపల్లి | 1.00 |
| మందమర్రి | 1.63 |
| చెన్నూర్ | 1.28 |
| క్యాతన్‌పల్లి | 1.45 |

### నిధులు మంజూరు.....

**గంగాధర్, ఈఈ ప్రజారోగ్య మున్సిపల్ ఇంజనీరింగ్**

అమృత్ 2.0 పథకం కింద ప్రభుత్వం ఉమ్మడి జిల్లాలోని పట్టణాల్లో చెరువుల సందరీకరణకు నిధులు మంజూరు చేసింది. టెండర్ దశలో ఉన్నాయి త్వరలో పనులు ప్రారంభమవుతాయి,...



**అక్షయ తృతీయ అమృత్ తెలంగాణ**

**తెలుగు దినపత్రిక వార్షికోత్సవ శుభాకాంక్షలు**


**తెలంగాణ స్టేట్ బ్యూరో కేఎల్ . రాములు,**



రాష్ట్ర ప్రజలకు అమృత్ తెలంగాణ పాఠకులకు అక్షయ తృతీయ శుభాకాంక్షలు రాష్ట్ర ప్రజలందరికీ మంచి జరగాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నాను ప్రారంభించిన అనతి కాలంలోనే ప్రజల హృదయాలను గెలుచుకున్న అమృత్ తెలంగాణ మరింత ముందుకు వెళ్లాలని మీ ఆశీర్వాదం ఉండాలని కోరుకుంటున్నాం

అమృత్ తెలంగాణ బ్యూరో సీనియర్ రిపోర్టర్ కేఎల్ రాములు,





ఆదిలాబాద్ జిల్లా ప్రజలకు, అధికారులకు, నాయకులకు, శ్రేయోభిలాషులకు

**అక్షయ తృతీయ & మేడే**

అమృత్ తెలంగాణ

**మొదటి వార్షికోత్సవ**

శుభాకాంక్షలు

**గీతపారిశ్రామిక సంఘం, ఆదిలాబాద్**


# జిల్లాకు 30 బడుల్లో ప్రీ ప్రైమరీ



## అంగన్‌వాడీ కేంద్రాలున్న పాఠశాలలే ఎంపిక

అమృత్ తెలంగాణ హైదరాబాద్ ప్రతినిధి

రాష్ట్రంలో ప్రతి జిల్లాలోని 30 ప్రభుత్వ పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక తరగతులు (ప్రీ ప్రైమరీ నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది, అంగన్‌వాడీ కేంద్రాలున్న ప్రభుత్వ పాఠాశలల ప్రాంగణాలను)

అందుకు ఎంపిక చేయనుంది, ప్రీ ప్రైమరీ తరగతులను ప్రారంభిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన నేపథ్యంలో విద్యాశాఖ మహిళ శిశు సంక్షేమ శాఖ అధికారులు సుదీర్ఘంగా చర్చించారు పర్సరీ ఎల్.కే.జీ. యూ. కే.జీ తరగతులను ప్రవేశ పెట్టేందుకు ఎలాంటి చర్యలు తీసుకోవాలి ? ఏఏ పాఠశాలలను ఎంపిక చేయాలి ?

ఇప్పుడు అంగన్‌వాడి కేంద్రాల్లో నడుస్తున్న తరగతుల కంటే భిన్నంగా ఏం చేయాలో

చర్చించారు తోలి దశలొ వచ్చే విద్యా సంవత్సరం (2025-26) నుంచి జిల్లాకు 30 అంటే 33 జిల్లాలకు 990 ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ తరగతులను ప్రారంభించాలని నిర్ణయించారు. ఒక్కో దాంట్లో కనీసం 30

## విద్యా వాలంటీర్ల నియామకం చిన్నారులకు కిట్లు

### *విద్యాశాఖ నుంచి ఏం చేస్తారంటే...*

ప్రస్తుతం చిన్నారులకు అంగన్‌వాడీ టీచర్లు విద్యాబుద్ధులు నేర్పుతున్నారు.

వారి విద్యార్హత ఇంటర్‌మీడియట్. దానికితోడు ఊ ళ్లోనివారే కావడంతో తల్లిదండ్రులు తమ పిల్లల్ని పంపేందుకు పెద్దగా ఆసక్తి చూపడం లేదు. ఒక వేళ పంపినా

ఒకటో తరగతికి వచ్చే సరికి ప్రైవేట్ పాఠశాలల వైపు మొగ్గు చూపుతున్నారు.

ఈ క్రమంలో ప్రీ ప్రైమరీ తరగతలను ప్రవేశ పెట్టనున్న పాఠశాలల్లోని అంగన్‌వాడీ కేంద్రాలను విద్యాశాఖ బలోపేతం చేయనుంది. అందుకు విద్యావాంటీర్లను నియమించాలని విద్యాశాఖ భావిస్తోంది. వారు ఇంటర్‌తోపాటు డీఈడీ చదివి ఉంటారు. ఇంకా టెట్ పాసై ఉంటారు. చిన్నారులకు విద్యాశాఖ నుంచి ముఖ్యమంత్రి పేరిట కిట్ ఇవ్వాలని భావిస్తున్నారు. అందులో బొమ్మలు, పుస్తకాలతో పాటు టై, బూట్లు లాంటివి ఉండొచ్చని సమాచారం. టీచర్‌కు ట్యాబ్‌లు కూడా ఇస్తారు. సమగ్ర శిక్షా నిధులతో సమాకూరుస్తారు,. ఆట వస్తువులను కూడ విద్యా శాఖ తన నిధులతో ఇవ్వనుంది




ఆదిలాబాద్ జిల్లా ప్రజలకు, అధికారులకు, నాయకులకు, శ్రేయోభిలాషులకు

**అక్షయ తృతీయ &**

అమృత్ తెలంగాణ

**మొదటి వార్షికోత్సవ**

శుభాకాంక్షలు



**జే.ఆర్. చవాన్** C.E. Warangal, Incharge, Superintending Engineer Operation Circle, Adilabad





**గన్ను జనార్ధన్ రెడ్డి** A.D.E., విద్యుత్ శాఖ - ఆదిలాబాద్

విద్యుత్ శాఖ సబ్ డివిజన్ కార్యలయం- ఆదిలాబాద్







# వరి కోత అన్నదాతకు మోత..!!

## వరి కోత యంత్రాలతో రైతులపై పెను భారం..!!

## వరి కోత యంత్రాలలో కమిషన్ల దందా..



అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి న్యూస్ : ఆరుగాలం కష్టపడి వేలాది రూపాయల పెట్టుబడులు పెట్టి అప్పులు చేసి వరి పంటలు సాగుచేసిన రైతులు చివరికి వరి కోత సమయంలోనూ దోపిడీకి గురవుతున్నారు. కోతలు ముమ్మరంగా ఉన్న సమయంలో కూలీల కొరతతో రైతులు యంత్రాలను ఆశ్రయిస్తున్నారు. వరి కోత యంత్రాల కమిషన్ల

దందా తో రైతులపై మరింత భారం పడుతోంది.దీంతో పెట్టుబడి కూడా మిగలడం కష్టంగా మారిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.జిల్లా వ్యాప్తంగా యాసంగి లో సుమారు 3 లక్షల ఎకరాల్లో వివిధ రకాల పంటలు సాగుచేశారు. ఇందులో చెరువు ఆయకట్టు, ప్రాజెక్టు పరిసర ప్రాంతాలు, బోరు బావుల వద్ద 1 లక్షల 92 వేల ఎకరాల్లో వరి సాగు చేశారు.ఇప్పటికే యాసంగి వరి పంటల కోతలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. దీంతో కొంతమంది రైతులు కూలీల సాయంతో వరి కోతలు చేపడుతున్నారు.ఎక్కువ శాతం మంది రైతులు కూలీలు సకాలంలో రాకపోవడంతో వరి కోత యంత్రాలను ఆశ్రయిస్తున్నారు. నిర్మల్ జిల్లాలో ముఖ్యంగా వరి పంట సాగు ప్రాజెక్టు పరిసర ప్రాంతాలైన స్వర్ణ ప్రాజెక్ట్ పరిధిలో సారంగాపూర్ , నిర్మల్, ఎస్సారెస్పీ ప్రాజెక్ట్ పరిధిలో లక్ష్మణ్చందా, మమడ,సోన్, కడెం ప్రాజెక్టు పరిధిలో కడెం, జన్నారం మండలాల్లో వరి పంటను సాగు చేశారు.

రైతులపై పెనుబారం

ప్రస్తుతం గ్రామ కమిటీలు, రైతు సంఘాలు

ముందస్తుగా గ్రామాల్లో రైతులతో మాట్లాడి వరి కోత ధరలను నిర్ణయించకపోవడంతో వరి కోత మిషన్ల కమిషనర్లు ఇష్టానుసారంగా రైతులను దోచుకుంటున్నారు.

వేలాది రూపాయల పెట్టుబడులు పెట్టి అప్పులు చేసి రైతులు పంటలు సాగు చేస్తే చివరికి వరి కోత కోసే సమయంలో కమిషన్ దారులు గంటకు 200 రూపాయలు చొప్పున రోజుకు 20 గంటలు వరి కోత మిషన్ నడిపించి నాలు వేల రూపాయల చొప్పున కమిషన్ తీసుకుంటున్నారు.

నెలరోజుల పాటు వరి కోత మిషన్లు గ్రామాల్లో వరి పంటలను కోస్తున్నాయి. రోజుకు రెండు నుంచి మూడు వేల రూపాయల చొప్పున కమిషన్ దారులు నెల రోజుల్లో లక్ష రూపాయల వరకు

సంపాదించుకుంటున్నారు.

వరి కోత యంత్రాలలో కమిషన్ల దందా..

జిల్లావ్యాప్తంగా వరికోతలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఒకవైపు కూలీలు రాకపోవడంతో

రైతులు వరి కోతయంత్రాలపై ఆసక్తి చూపుతున్నారు. ఇతర రాష్ట్రాలైన చత్తీస్గడ్,పంజాబ్, హర్యానా, మధ్యప్రదేశ్, బీహార్, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర తదితర రాష్ట్రాల నుండి పెద్ద మొత్తంలో వరి కోత యంత్రాలు బ్రోకర్లు కమిషన్ దార్ల సహకారంతో గ్రామ గ్రామాన దర్శనమిస్తున్నాయి. వరి కోతలు చేసే టూ వీలర్ హార్వేర్ యంత్రానికి గంటకు 2200 వందల రూపాయలు తీసుకుంటున్నారు. చైన్ మిషన్ కొరకు 2500 నుండి 2800 తీసుకుంటున్నారు. ఫోర్ వీలర్ యంత్రానికి గంటకు 2500 చొప్పున తీసుకుంటున్నారు. కమిషనర్లు ముందస్తుగా వరి కోత యంత్రాల యజమానులతో ఒప్పందం కుదుర్చుకొని గంటకు ఇంత చెల్లిస్తామని డబ్బులు వసూలు చేసే బాధ్యత మేము తీసుకుంటామని నచ్చజెప్పి ఇతర రాష్ట్రాల నుండివరి కోత యంత్రాలను తీసుకొస్తున్నారు. గంటకు యజమానికి 1700 రూపాయల చొప్పున ఇస్తామని ఒప్పుకొని రైతుల అవసరాన్ని బట్టి 1800 నుండి 2000 చొప్పున తీసుకుంటున్నారు. దీంతో కమిషన్ దారులకు గంటకి 200 నుంచి 300 రూపాయలు సంపాదిస్తున్నారు. చైన్ మిషన్ గంటకు 2500

నుండి 2800 వరకు రైతుల వద్ద కమిషన్దారులు తీసుకుంటున్నారు. యజమానికి 2300 రూపాయలు

మాత్రమే చెల్లిస్తున్నారు. ఇతర రాష్ట్రాలకు చెందిన

యజమానులు వరి కోత యంత్రాలు ఉన్నప్పటికీ ఈ ప్రాంతాల్లో పరిచయాలు లేకపోవడంతో కమిషన్

దారులకు అప్పగిస్తున్నారు. కమిషన్ దారులు వారి ఇష్టానుసారంగా రైతులపై భారం మోపుతున్నారు.

# అన్ని భూముల వివరాలు ఒకేచోట పదిలంగానే నా..?

## ఇకపై ప్రతీ గ్రామానికిఓ విలేజ్ అకౌంట్

## నూతన చట్టం భూ భారతితోకొత్త నిబంధన

## నిబంధన తీసుకువచ్చినరాష్ట్ర ప్రభుత్వం




అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి : ప్రతీ రైతుకు ఒక భూమి ఖాతా ఉన్నట్లే, ప్రతి వ్యక్తికి ఒక ఆధార్ ఉన్నట్లే, ఇకపై ప్రతి గ్రామానికో రెవెన్యూ ఖాతా (విలేజ్ అకౌంట్) నిర్వహించేలా ప్రభుత్వం కొత్త చట్టం భూ భారతిలో నిబంధన తీసు కొచ్చింది. ధరణికి ముందు 32 కాలమ్లతో పహాణీ నిర్వహణ ఉండేది. ఆ తర్వాత ఆర్వోఆర్–2020లో అది కాస్త రద్దయ్యింది. రద్దు చేసిన తర్వాత ఒకే కాలమ్ పహాణీ ఏర్పాటు చేశారు. చేతి రాతతో రాసే దస్త్రాలకు బదులు అన్నీ ఆన్లైన్ చేసేశారు. దీంతో ముద్రణ ప్రతు లు అందుబాటులో లేవు. తాజాగా ప్రతి గ్రామానికి ఒక ఖాతా ఉండేలా ఆర్వో ఆర్–2025 చట్టం వీలు కల్పిస్తోంది. ఈచట్టం వల్ల గ్రామంలోని అన్ని రకాలభూముల వివరాలు ఒకేచోట పదిలంకానున్నాయి. గ్రామ ఖాతాను నిర్వహించేందుకు వచ్చే నెలలో గ్రామ పరిపాలన అధికారులను రాష్ట్ర ప్రభుత్వంనియమించనుంది. 2014కు పూర్వగ్రామాల్లో రెవెన్యూ శాఖ ఏటా జమాబందీ నిర్వహించేది. రెవెన్యూ, నీటిపారుదల, వ్యవసాయ శాఖల సిబ్బందిఏడాదికోమారు గ్రామంలోని వ్యవసాయ భూముల వివరాలను అందులోలనమోదు చేస్తారు. అలాగే ఆ ఏడాదిచోటు చేసుకున్న అన్ని రకాల మార్పులు, చేర్పులను కూడా ఇందులో నమోదు చేసేవారు. వీఆర్వో, వీఆర్ఏలు నమోదు చేసిన మార్పులను పహాణీల్లోనిసమాచారంతో పోల్చి తహసీల్దార్కార్యాలయానికి నివేదించేవారు. ఆసమాచారాన్ని రెవెన్యూ మాతృరికారు–1బిలో నమోదు చేసేవారు. కానీ 2014 తర్వాత జమాబందీ, పహాణీ నమోదు తదితర ప్రక్రియలు నిలిచిపోయాయి.


రెండింట వివరాలు నమోదు


కొత్త చట్టంలోని సెక్షన్ 13(12) ద్వారాగ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణకువీలు కల్పించింది. దీని ప్రకారం గ్రామపహాణీ, ప్రభుత్వ భూముల రిజిస్టర్,మార్పుల రిజిస్టర్, నీటి వనరుల రిజిస్టర్లను ప్రత్యేకంగా నిర్వహిస్తారు.అలాగే ఆర్వోఆర్లోని వివరాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్ చేయనున్నారు.

సాగుభూముల రిజిస్ట్రేషన్తో పాటుమ్యుటేషన్ జరిగిన ప్రతిసారి ఆన్లైన్గ్రామ రికార్డుల్లోనూ మార్పులు జరుగుతాయి. ఈ వివరాలన్నింటినీ ఏటా డిసెంబరు 31న ముద్రిస్తారు. ఆన్ లైన్లోనేకాకుండా ముద్రిత దస్త్రాలు కూడా అందుబాటులో ఉండనున్నాయి.

– చెరువులు మాయం కాకుండాఉండేందుకు రిజిస్టర్...

రాష్ట్రంలో చెరువులు, కుంటలకు చెందినభూములు ఎలాంటి కబ్జాకు గురికాకుండా ఉండేందుకు ఏటా ఒక రిజిస్టర్ను నిర్వహిస్తారు. అందులో విస్తీర్ణం,ఎఫ్టీ ఎల్, బఫర్ జోన్ ప్రాంతాలు, ఆయకట్టు, సాగునీటి కాలువలు, చెరువులులేదా కుంటలోకి నీటిని తెచ్చే పాటు కాలువల వివరాలనూ నమోదు చేస్తారు.ఆన్లైన్లోనూ ఈ వివరాలు అందుబాటులోఉంటాయి. దీనివల్ల కబ్జా జరిగితే పాతరికార్డుల ఆధారంగా చర్యలు తీసుకోవచ్చని అధికారులు చెబుతున్నారు.









# ఎల్ఆర్ఎస్‌లో తప్పులు సవరించుకోవచ్చు

**అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి**

ఎల్ఆర్ఎస్ లో ఎలాంటి తప్పులు దొర్లినా స్థానిక అధికారుల వద్దనే సవరించుకునేందుకు అవకాశమందని ఆదిలాబాద్ మున్సిపాల్టీలో ఎల్ఆర్ఎస్ ఎల్2 అధికారిగా ఉన్న పట్టణ ప్రణాళిక విభాగం అధికారి (టీపీఓ) సుమలత తెలిపారు. ప్లాట్ల క్రమబద్ధీకరణ కోసం తెచ్చిన ఎల్ఆర్ఎస్‌లో తప్పులతో దరఖాస్తువారుల్లో అయోమయం నెలకొంది ఈ నేపథ్యంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై అమృత్ తెలంగాణా ఆమెతో ముఖా ముఖిని నిర్వహించింది. వివరాలు ఇలా..

❓ అమృత్ తెలంగాణ ఆన్‌లైన్‌లోనే దరఖాస్తుదారులు నేరుగా తప్పులు సరిద్దుకునే అవకాశం ఉందా ?

✅ టీపీఓ : అలాంటి వెసులుబాటు ఇవ్వలేదు. సంబంధిత ఎల్2 అధికారి లాగాన్‌లోనే తప్పులు పరిదిద్దాల్సి ఉంటుంది. తప్పసరిగా కార్యాలయానికి వచ్చి సమ స్యను తెలపాలి.

❓ :దరఖాస్తుదారే నేరుగా రెవెన్యూ, నీటి పారుదల శాఖ అశికారుల వద్దకు వెళ్లి ఎన్ఓసీ తీసుకురావాలా? మీ వద్దకు వస్తే సరిపోతుందా?

✅ :దరఖాస్తుదాలకు ఇబ్బందులు రాకుండా మేమే ప్రత్యేకంగా ఒక ప్రొఫార్మా తయారు -చేయించాం మాకు వివరాలు చెబితే మున్సిపల్ ఉద్యోగిని ఆయన వెంట పంపిస్తాం. రెవెన్యూ నీటిపారదల అధికారులు అక్కడికి వచ్చి పరిశీలిస్తారు.

❓ ఇప్పటి వరకు ఎలాంటి సమస్యలు, మొత్తం ఎన్ని పరిష్కరించారు?

✅ : ప్లాట్ల పరిమాణం తక్కువ, ఎక్కువగా రావడం, రుసుము రూ. లక్షల్లో చూపించడం, ఇంటి నెంబరు, చరవాణి నెంబరు తప్పుగా ఉండటం వంటి సమస్యలకు మాదృష్టికి వస్తున్నాయి, వాటిని వెంటనే సవరిస్తున్నాం ఇప్పటి వరకు 200 లకు పైగా దరఖాస్తుల్లో తప్పులు సవరించాం.

❓ మొత్తం 22 వేల దరఖాల్లో నిషేధిత జాబితాలో ఉన్నవెన్ని?

✅ నిషేధిత జాబితాలో 3 వేల వరకు దరఖాస్తు లుండగా, మరో 3 వేల దరఖాస్తులు చెరువులు కంటల సమీపంలో ఉన్నట్లు చూపెడుతున్నాయి మిగతా దరఖాస్తుదారులు రుసుము చెల్లిస్తే చాలు ప్లాట్లు ఎల్1 స్థాయిలో మున్సిపల్ అధికారి పరిశీలించి ఆమోదిస్తే చాలు ఎల్ఆర్ ఎస్ ఎల్2కి అక్కడి నుంచి ఎల్3 అధికారిగా ఉన్న కమిషనర్ వద్దకు వెళ్లి ఆమోదమవుతుంది.

❓ : నిషేధిత భూముల జాబితాలో ఉన్న ప్లాట్ల సంగతి ఏమిటి?

✅ : అలాంటి ప్లాట్లపై మున్సిపల్, రెవెన్యూ, నీటిపారుదలశాఖ ముగ్గురితో సర్వే చేయిస్తున్నాం. నిషేధిత భూముల్లో, చెరువులు, కుంటల వద్ద ఎఫ్‌టీఎల్ పరిధిలో ప్లాట్లు ఉన్నాయా లేదా అనేది పరిశీలించి రెవెన్యూ, నీటి పారుదల శాఖ అధికారులు నిరభ్యంతరపత్రం పై సంతకం చేసిచ్చాక లాగిన్‌లోకివెళ్లి సదరు దరఖాస్తుదారుడి వివరాల్లో జతచేస్తున్నాం, ఆ తరువాత రుసుము తీసుకుంటున్నాం.


టీపీఓ ఎ. సుమలత ఆదిలాబాద్

# పత్తి కట్టె.. ఆదాయం తెచ్చిపెట్టె !

**అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్**

పత్తి పంట చేతికొచ్చిన తర్వా వ్యర్థంగా పడి ఉండే పత్తి కట్టె ఇప్పుడు రైతులకు ఆదాయవనరుగా మారింది ఈ మేరకు ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో బయోఫ్యూయల్ బ్రిక్ పరిశ్రమను ఏర్పాటు చేసిన ఓ కంపేనీ ఈ కట్టెను కోనుగోలు చేస్తోంది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో11 లక్షల ఎకరాల్లో పత్తి సాగవుతోంది దాదాపు 3.60 లక్షల మంది రైతులు సాగుచేస్తుండగా పంట అనంతరం టన్నుల కొద్ది పత్తి కట్టె పోగవుతోంది సాధారణంగా రైతులు ఈ కట్టెను పోలాల్లోనే కాల్చేస్తుంటారు. అయితే కంపేనీ ప్రతినిధి దారులే పోలాలకు వెళ్లి దాన్ని సేకరిస్తున్నారు. ప్రస్తత సీజన్‌లో కంపేని రోజుకు 70 టన్నుల కట్టేను కొనుగోలు చేస్తుంది. ఇలా గత ఏడాది 9 వేల టన్నులు కొనుగోలు చేశారు రైతలకు ఎకరాకు రూ॥ 1000 చెల్లించి కొనుగోలు చేసి తీసుకెళ్తున్నారు పోలానికి ఒక యంత్రాన్ని పంపించి అక్కడే కట్టెను పిప్పిగా మార్చి తెచ్చుకుంటున్నారు. ఈ పిప్పిని యంత్రాల ద్వారా బ్రిక్స్‌గా తయారుచేసి సంచుల్లో నింపి రవాణ చేస్తుంటారు. ఎకరా పొలం నుంచి సేకరించిన కట్టెతో తేమశాతం వృధా పోను 6 క్వింటాళ్ల బ్రిక్స్ తయారువుతాయి. బొగ్గుకు ప్రత్యామ్నాయంగా


పొలాల నుంచి సేకరించిన పత్తి కట్టె – పత్తి కట్టెతో తయారుచేసిన బ్రిక్స్

అనేక పరిశ్రమలు ఈ బ్రిక్స్ కొనుగోలుకు మొగ్గు చూపుతున్నాయి పత్తి బ్రిక్స్ వినియోగిస్తే పోగ రాకపోవడం, పర్యావరణ పరిరక్షణకు దోహద పడుతుండటంతో ఎక్కువగా ఫార్మసీ డేయిరీ కంపేనీలు వీటిని కొనుగోలున్నాయి ఈ మేరకు హైదరాబాద్‌తోపాటు మహారాష్ట్రలోని పలు పరిశ్రమలకు వీటిని రవాణా చేస్తున్నారు. ప్రస్తుతం మార్కెట్‌లో బ్రిక్స్ కిలో ధర రూ. 6-7 వరకు ఉంది రైతులు పత్తి పంట పూర్తికాగానే కట్టెను తొలగించి పొలంలోనే కాల్చేస్తుండటంతో వాతావరణ కాలుష్యంతో పాటు భూసారం దెబ్బతింటుందని, మిత్రపురుగులు చనిపోతున్నాయని కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ రాజశేఖర్ తెలిపారు పొలం నుంచి పత్తి కట్టెను పూర్తిగా తరలించడంతో గులాబీ పురుగ వ్యాప్తిని అరికట్టవచ్చని వివరించారు.







# చారిత్రాత్మకం - చైతన్యవంతం.. మేడే

అమృత్ తెలంగాణ

అనేక పెట్టుబడిదారీ దేశాల్లో ఆర్థిక సంక్షోభం తీవ్రమవుతున్న వేళ.. ఆ సంక్షోభ భారాలను పాలకులు సాధారణ శ్రామికులపై నెట్టేస్తున్న వేళ.. ఆ భారాలకు వ్యతిరేకంగా బాగా అభివృద్ధి చెందిన అమెరికాతో సహా కార్మికోద్యమాలు పెరుగుతున్న వేళ.. ప్రజల అసంతృప్తి కారణంగా అనేక దేశాలలో ప్రభుత్వాలు కూలిపోతున్న వేళ.. మనదేశంలో శ్రామికవర్గ హక్కులపై తీవ్రమైన దాడి జరుగుతున్న వేళ.. శ్రామిక వర్గం మేడే జరుపుకుంటోంది.

ఈ సందర్భంగా ప్రత్యేక కథనం..

సామ్రాజ్యవాదం ముఖ్యంగా అమెరికా కుతంత్రాలు, సోషలిస్టు క్యూబాపై కొనసాగుతున్న ఆర్థిక ఆంక్షలు, మాతృభూమి రక్షణకోసం రక్తం ఓడుతున్న పాలస్తీనా, ఉత్తరకొరియా, చైనా దేశాలపై హూంకరింపులు, అధ్యక్ష ఎన్నికలలో ట్రంప్ గెలిచిన తరువాత అనేక దేశాలతో చేస్తున్న సుంకాల యుద్ధాలు ఇవన్నీ అమెరికా, మిగిలిన సామ్రాజ్యవాద దేశాలు తమతమ దేశాలలోని ఆర్థిక సంక్షోభాల నుండి గట్టెక్కడానికే. "సామ్రాజ్యవాదం ఉన్నన్నాళ్లూ యుద్ధాలు అనివార్యం" అన్న లెనిన్ మహాశయుని నిర్ధారణ అక్షర సత్యాలని ప్రపంచ పరిణామాలు సూచిస్తున్నాయి. నేడు ప్రపంచంలో ఎక్కడ యుద్ధాలు జరుగుతున్నా అవి సామ్రాజ్యవాదం, ముఖ్యంగా అమెరికన్ సామ్రాజ్యవాదం జోక్యంతోనే అన్నది వాస్తవం. గాజాపై అమెరికా అండతో ఇజ్రాయెల్ చేస్తున్న మారణహోమం అత్యంత అమానవీయం. కాల్పుల విరమణ ఒప్పందాన్ని కూడా ఇజ్రాయెల్ ఉల్లంఘిస్తోంది. సిరియా, యెమెన్, ఇరాన్, లెబనాన్, ఇరాక్ దేశాలపై కూడా బాంబు దాడి చేసింది.

ప్రత్యామ్నాయం వైపు చూపు..

ప్రపంచం అపరిమిత రుణ భారంలోకి ప్రవేశిస్తోంది. సామ్రాజ్యవాద శక్తులు సంక్షోభం యొక్క మొత్తం భారాన్ని ప్రపంచ దక్షిణాది దేశాల కార్మికులు, ప్రజలపై నెట్టడానికి ప్రయత్నిస్తున్నాయి. ఈ సంక్షోభం శ్రామిక ప్రజల కష్టాలను పెంచుతూనే, నయా ఉదారవాద పెట్టుబడిదారీ వ్యవస్థ దివాళాకోరుతనాన్ని సమిష్టిగా ఎదుర్కోవడానికి ఒక అవకాశాన్ని కూడా కల్పిస్తోంది. ఈ దాడులకు వ్యతిరేకంగా శ్రామిక ప్రజల్లోని వివిధ వర్గాల ప్రతిఘటన కూడా పెరిగింది. రెండు నెలల్లోనే కార్మికవర్గం రెండు భారీ సమ్మెలు చేయడంతో గ్రీస్ దేశం స్తంభించిపోయింది. గాజాలో ఇజ్రాయెల్ చేసిన మారణహోమానికి వ్యతిరేకంగా, పాలస్తీనా ప్రజల హక్కుల కోసం నిలబడటానికి ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది ప్రజలు ముందుకు రావడం కూడా ధైర్యాన్నిస్తుంది. తాజాగా శ్రీలంక ఎన్నికలలో వామపక్ష అభ్యర్థి గెలుపు ప్రజలు ప్రత్యామ్నాయం వైపు చూస్తున్నారన్న దానికి తార్కాణం.

భారత కార్మికవర్గం - ముందున్న సవాళ్ళు..

దేశంలోని సహజ వనరులను, ప్రభుత్వ ఆస్తులను ఒక పథకం ప్రకారం బడా పెట్టుబడిదారులకు ధారాదత్తం చేయడానికి తోడ్పడేలా ప్రభుత్వ విధానాలను రూపొందించి, మొత్తంగా ఆర్థిక యాజమాన్య వ్యవస్థ స్వరూపాన్నే మోడీ ప్రభుత్వం మార్చేసింది.

సామాన్యులను దోచుకుని, కార్పొరేట్లు లాభపడేలా చేయడమే ఈ విధానాల సారం. ఉద్యోగాలలో కోత, సైన్యంతో సహా అన్ని ప్రభుత్వ సంస్థలలో కాంట్రాక్టు పద్ధతి, పెన్షన్ సంస్కరణలు ఈ విధానాలలో భాగమే. ఎన్‌పిఎస్ రద్దు చేసి, పాత పెన్షన్ విధానం (ఓపిఎస్) పునరుద్ధరించాలని దేశవ్యాపితంగా ఉద్యోగులు పోరాడుతుంటే, ఆ పని చేయకపోగా యూపీఎస్ అనే మరో మోసపూరిత పథకాన్ని తీసుకు వచ్చింది. దీనికితోడు ఓపిఎస్‌ను కూడా బలహీనపరిచేలా నూతన పీఆర్సీ పెరుగుదలలు పాత పెన్షనర్లకు వర్తించవని దొడ్డిదారి చట్టం చేసింది. ఈపిఎస్‌లో కనీస పెన్షన్ పెంచడానికి ససేమిరా నిరాకరిస్తోంది. మొత్తం అన్నిరకాల పెన్షన్ నిధులన్నీ షేర్ మార్కెట్‌లో పెడుతూ, కార్పొరేట్లకు సిరులు కురిపిస్తోంది.

భారత కార్మికవర్గ ఉద్యమం క్లిష్టతరమైన సవాళ్లతో కూడిన పరిస్థితిని ఎదుర్కొంటోంది. పాలకవర్గం ప్రతిస్పందన మరింత దూకుడుగాను, నిరంకుశంగానూ మారింది. ప్రజాస్వామ్య హక్కులను ప్రజలు క్రమంగా కోల్పోతున్నారు. రాజ్యాంగంపై పెద్దఎత్తున దాడి జరుగుతోంది. ఈ దాడి, నయా ఫాసిస్ట్ లక్షణాలను ప్రదర్శించే బిజెపి నేతృత్వంలోని ఎన్డీఏ పాలన యొక్క ముఖ్య లక్షణంగా మారింది.

ప్రభుత్వానికి తగ్గిన బలం.. లేబరు కోడ్‌లు..

ఈసారి 400 సీట్లు పైమాటే అని దేశ ప్రధానితో సహా పాలక పార్టీ నేతలు ఎంత ఊదరగొట్టినా, 18వ లోక్‌సభ ఎన్నికలలో మోడీ ప్రభుత్వం పూర్తి మెజారిటీని కూడా కోల్పోయింది. దీనికి ప్రధాన కారణం రైతులు, ముఖ్యంగా కార్మికవర్గం యొక్క స్థిరమైన ప్రతిఘటనా ఉద్యమాలే. పార్లమెంటులో బలం చాలా తగ్గిపోయినప్పటికీ, కార్పొరేట్ మతతత్వ సంబంధానికి ప్రాతినిధ్యం వహిస్తున్న మోదీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం అన్ని రంగాలలో తీవ్రమైన నిరంకుశ చర్యల ద్వారా నయా ఉదారవాద విధానాలను ముందుకు తీసుకుపోవడానికి తీవ్రంగా ప్రయత్నిస్తోంది. మొత్తం ఉపాధి రంగంలో అనిశ్చితను ప్రోత్సహించడానికి సంఘటిత, అసంఘటిత రంగాలలోని ఉపాధి సంబంధాలు నిరంతరం పునర్నిర్మించబడుతున్నాయి. దీని ఉద్దేశం కేవలం కార్మిక వ్యయాలను తగ్గించడం మాత్రమే కాదు, మరింత ముఖ్యంగా కార్మికుల హక్కుల కోసం పోరాడే ట్రేడ్ యూనియన్లను నిర్మూలించడానికి, వారిపై వాస్తవిక బానిసత్వ పరిస్థితిని విధించడం. తాజాగా చేసిన లేబర్ కోడ్‌లు ఈ ప్రక్రియను సులభతరం చేస్తాయి. శాశ్వత ఉపాధి అనేది పెద్ద ఎత్తున ఔట్ సోర్సింగ్, అప్రెంటీస్‌లు, ట్రైనీలు, ఇంటర్న్‌షిప్‌లు మొదలైన వాటి ద్వారా భర్తీ చేయబడి, కార్మికులను కార్మికచట్టాల పరిధికి వెలుపల ఉంచడానికి వినూత్న పరిభాషను ఉపయోగిస్తున్నారు.




ప్రభుత్వ సంస్థల ప్రైవేటీకరణ..

విద్యుత్, బొగ్గు, ఖనిజాలు, పోర్టు, డాక్, బ్యాంకింగ్, బీమా రంగాలలో పాలకులు ముఖ్యంగా ప్రైవేటీకరణను దూకుడుగా కొనసాగిస్తున్నారు. అయితే, ప్రభుత్వ రంగాన్ని, భారతదేశ ప్రజల ప్రయోజనాలను కాపాడటానికి సర్వశక్తితో కార్మికులు కూడా పోరాడుతున్నారు. దేశంలోని రైతు ఉద్యమం చారిత్రాత్మక రైతు పోరాటం ద్వారా రద్దు చేసిన నల్ల చట్టాలను, దొడ్డిదారుల ద్వారా క్రూరమైన వ్యవసాయ చట్టాలను తిరిగి ప్రవేశపెట్టడానికి మోదీ ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. కొత్త వ్యవసాయ మార్కెటింగ్ విధానం అటువంటి మోసపూరిత చర్యలకు నిదర్శనం. మనదేశ వ్యవసాయ మార్కెట్‌ను తమ ఉత్పత్తులకు బార్లా తెరవాలన్న అమెరికా ఒత్తిడికి కేంద్ర ప్రభుత్వం సిగ్గు లేకుండా లొంగిపోతోంది. ప్రభుత్వ చర్యలన్నీ అడవులు, భూమి, సముద్రం వంటి మన సహజ వనరులను దోచుకుని, దాని సన్నిహితులకు, గుత్తాధిపత్య పెట్టుబడికి ప్రయోజనం చేకూర్చడానికి ఉద్దేశించబడ్డాయి. ఇవన్నీ పర్యావరణంపై హానికరమైన ప్రభావాన్ని చూపుతూ, వినాశకరమైన వాతావరణ మార్పులకు తోడ్పడుతున్నాయి.

కార్పొరేట్లకు నజరానాలు..

బహుముఖ ప్రోత్సాహక పథకాల ముసుగులో జాతీయ ఖజానా నుండి పెట్టుబడిదారీ వర్గాలకు నేరుగా సబ్సిడీ ఇవ్వడానికి వివిధ చర్యలు ప్రవేశపెట్టబడుతున్నాయి. ప్రజల ప్రజాస్వామ్య, రాజ్యాంగ హక్కులను అణచివేయడం ద్వారా నయా ఉదారవాదానికి వ్యతిరేకంగా ఉన్న అన్ని వ్యతిరేకతలను అణచివేయడానికి ప్రయత్నాలు చేస్తోంది. ఉపా, పిఎంఎల్ఏ మొదలైన వాటితో పాటు భారతీయ న్యాయ సంహిత వంటి కొత్త చట్టాల ద్వారా ప్రజల సమిష్టి నిరసనలను నేరంగా పరిగణించేంతవరకు వెళుతోంది. అదే సమయంలో మోడీ ప్రభుత్వం "జన్ విశ్వాస్" చట్టం అని పిలవబడే నిబంధనల ప్రకారం బాయిలర్ చట్టం, అటవీ చట్టం, టీ చట్టం, రబ్బరు చట్టం, ఔషధ రంగానికి సంబంధించిన 41 చట్టాల కింద కార్పొరేట్ల 180 నేరాలను నేరరహితం చేసింది. తాజా కేంద్ర బడ్జెట్లో యాజమాన్యాల మరో 100 నేరాలను నేరాల నుండి తొలగించారు. ఇది కార్మిక చట్టాలతో సహా చట్టాలను శిక్షార్హత లేకుండా ఉల్లంఘించడానికి ఒక లైసెన్స్ తప్ప మరొకటి కాదు.

హక్కులపై దాడులు..

మరోవైపు కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను నిలబెట్టుకోవడానికి చేసే సమిష్టి చర్యలను సైతం నేరంగా పరిగణిస్తున్నారు. కార్మికులు, వారి సంఘాలు సమిష్టిగా ఫిర్యాదు చేయడాన్ని బిఎన్ఎస్ (భారతీయ న్యాయ సంహిత) సెక్షన్ 111 కింద 'వ్యవస్థీకృత నేరం'గా పరిగణించి, బెయిల్ లేని జైలు శిక్షతో సహా పోలీసు చర్యలకు దారితీస్తుంది. ఇప్పటికే అనేక బిజెపి పాలిత రాష్ట్రాల్లో కార్మిక సంఘాల నాయకులు, కార్మికుల ఫిర్యాదులను యాజమాన్యానికి లేదా కార్మికశాఖకు సమర్పించినందుకు తప్పుడు క్రిమినల్ కేసుల్లో ఇరికించబడ్డారు. కార్మిక నియమావళి అమలుకు ముందే, ముఖ్యంగా ప్రభుత్వ సంస్థలు / విభాగాలలో గేట్ మీటింగులు, డిపార్ట్‌మెంటల్ సమావేశాలు, కరపత్రాల పంపిణీ, మెమోరాండం సమర్పించడం వంటి సాధారణ ట్రేడ్ యూనియన్ కార్యకలాపాలు వాస్తవంగా నిషేధించబడ్డాయి. ఇవి కార్మికులలో భయానక వాతావరణాన్ని సృష్టించడానికి ఉద్దేశించినవి. దేశం రికార్డు స్థాయి గరిష్ట నిరుద్యోగాన్ని, నిజ వేతనాలలో నిరంతర క్షీణతను చూస్తోంది. నికర విలువ జోడించిన దానిలో వేతనాల వాటా 2020లో 18.9 శాతం నుండి 2023లో 15.9 శాతానికి తగ్గింది. అదే కాలంలో లాభాల వాటా నికర విలువ జోడించిన దానిలో 38.7 శాతం నుండి 51.9 శాతానికి పెరిగింది. తీవ్ర పేదరికం, పోషకాహార లోపం దేశంలో పెరుగుతున్నాయి. ప్రైవేట్ మైక్రోఫైనాన్స్ సంస్థలు సూపర్ లాభాలను ఆర్జించడం ద్వారా పేద వర్గాలలో రుణభారం ఆందోళనకరంగా పెరుగుతోంది.. ఇది చాలా మంది రుణగ్రస్తులను చేస్తూ ముఖ్యంగా అన్నదాతలను ఆత్మహత్యలకు నెట్టివేస్తోంది.ప్రభుత్వ విధానాల మూలంగా దేశంలో ఎన్నడూ లేనంతగా ఆర్థిక అసమానతలు పెరుగుతున్నాయి. 2022-23 ప్రపంచ అసమానతల నివేదిక దేశంలో కేవలం ఒక్క శాతం సంపన్నులు 22.6 శాతం ఆదాయాలను, 40.1 శాతం దేశ సంపదను స్వంతం చేసుకుంటున్నారని వెల్లడించింది. బ్రిటిష్ కాలం కంటే కూడా ఇది భారతదేశ చరిత్రలో అత్యధికంగా ఉంది. ఇదే సందర్భంలో దేశంలోని అట్టడుగు 50 శాతం మంది చేతుల్లో కేవలం మూడు శాతం సంపద మాత్రమే ఉంది.

మతతత్వ విధానాలు.. రాజేస్తున్న విద్వేషాలు..

ఆర్ఎస్ఎస్ నేతృత్వంలోని హిందూత్వ శక్తులు సమాజాన్ని మతతత్వానికి గురిచేస్తున్నాయి. ఇది ఐక్యతను దెబ్బతీస్తుంది. నయా ఉదారవాద దాడికి వ్యతిరేకంగా ఐక్య పోరాటాన్ని బలహీనపరుస్తుంది. మోడీ నేతృత్వంలోని ప్రభుత్వ పాలనా, చట్టపరమైన పాలనా ప్రక్రియను, దాని సారం.. పరిపాలనతో సహా మొత్తం విద్యావ్యవస్థను తారుమారు చేస్తూ మైనారిటీలపై మతపరమైన విషాన్ని , ద్వేషాన్ని వ్యాప్తిచేస్తోంది. మైనారిటీలలో మత ఛాందసవాద శక్తులు కూడా చురుగ్గా పనిచేస్తున్నాయి. మతతత్వ శక్తులను సైద్ధాంతికంగా, రాజకీయంగా, సామాజికంగా, సాంస్కృతికంగా.. వీధుల్లో ఎదుర్కోవడానికి, శ్రామికవర్గ ఐక్యత, సంఘీభావాన్ని కాపాడుకోవడానికి కార్మికవర్గం దృఢ సంకల్పాన్ని చూపించాలి.

ప్రజానుకూల పాలనలో..

బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రతీకార, వివక్షతో కూడిన రాజ్యాంగ విరుద్ధ చర్యలను సవాలు చేస్తూ, శ్రామిక ప్రజల హక్కులు, జీవనోపాధిని కాపాడుతూ, ప్రజానుకూల విధానాలను అమలు చేస్తున్న కేరళలోని ఎల్డీఎఫ్ ప్రభుత్వం పెట్టుబడిదారీ సమాజ పరిమితులకు లోబడే ప్రత్యామ్నాయ విధానాలను దేశానికి అందిస్తోంది.

ఆంధ్రప్రదేశ్‌లో ..

రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన తెలుగుదేశం- జనసేన- బిజెపి కూటమి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ వినాశకర విధానాలనే కొనసాగిస్తోంది. రాష్ట్రంలో సోదర భావంతో ఉండే వివిధ తరగతుల ప్రజల మధ్య చిచ్చులు పెట్టడానికి గోతికాడ నక్కలా కాచుకుని కూర్చున్న మతతత్వ శక్తులకు ఊతం ఇచ్చేలా టిడిపి, జనసేన వ్యవహరించడం అత్యంత ఆందోళనకరం. అంతేగాక, ఆంధ్ర రాష్ట్రానికే ప్రమాదకరంగా మారనున్నాయి. మత సామరస్యానికి ప్రతీకగా నిలిచిన రాష్ట్రంలో శ్రామిక ప్రజల ఐక్యతను కాపాడుకోవడం ప్రథమ కర్తవ్యంగా ఉండాలి.

డబుల్ ఇంజన్ సర్కార్ వస్తే విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ ఆగిపోతుందనే భ్రమలను కాస్తా పటాపంచలు చేస్తూ, కూటమి పార్టీలు పూర్తిగా మోడీ ప్రభుత్వానికి సహకరిస్తున్నాయి. మరో అడుగు ముందుకు వేసి రాష్ట్ర ప్రభుత్వం విశాఖ స్టీల్ ప్లాంటుకు అతి సమీపంలోనే అనకాపల్లి జిల్లా నక్కపల్లి వద్ద ప్రైవేట్ ఆర్సలర్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు చకచకా సన్నాహాలు చేస్తుంది. అంతేకాక, దానికి అవసరమైన ఇనుప ఖనిజం, పోర్టు వంటివి కూడా కల్పిస్తోంది. మరోపక్క కార్మిక పోరాటాలపై నిర్బంధాలు, ముందస్తు అరెస్టులు, కేసులు వంటివి హామీకి భిన్నంగా గత ప్రభుత్వంలో లాగానే కొనసాగుతున్నాయి. కనీస వేతనాల సవరణ లేదు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పేరున బడా సంస్థలకు భూమితో సహా వనరులను దోచి పెడుతున్నారు.

పెరుగుతున్న ప్రతిఘటన..

దేశంలో ఇంతకు ముందెన్నడూ లేనివిధంగా జరుగుతున్న విద్వేషపూరితమైన పరిస్థితులను శ్రామికవర్గం ధైర్యంగా ప్రతిఘటిస్తోంది. ప్రాథమిక హక్కుల కోసం, ప్రభుత్వ దురాగతాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా కార్మికసంఘాలు అసంఖ్యాక పోరాటాలు నిర్వహించాయి. తమిళనాడులో శాంసంగ్ కార్మికుల సమ్మె ప్రపంచవ్యాప్తంగా కార్మికవర్గానికి స్ఫూర్తిని ఇవ్వడమే కాకుండా, భారతదేశ కార్మికవర్గానికి మరింత ఉత్సాహాన్నిచ్చింది. విద్యుత్ ఉద్యోగుల పోరాటాలు, సమ్మెలు ఆయా తరగతిని సమీకరించడంలోను, ప్రైవేటీకరణ బాధితులైన ప్రజల నుండి మద్దతును కూడగట్టడంలోనూ కొత్త ప్రమాణాలను ఏర్పరుస్తున్నాయి. ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా గత నాలుగేళ్లకు పైగా విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ కార్మికులు అలుపెరగని పోరాటాన్ని కొనసాగిస్తూ, కేంద్ర ప్రభుత్వాన్ని నిలవరించారు. ఈ మధ్యకాలంలో అనేక సంస్థలలో కాంట్రాక్ట్ కార్మికులు చేసిన కొన్ని విజయవంతమైన పోరాటాలు, సరైన దిశలో పోరాడుతూ ఉంటే ప్రభుత్వ దుర్మార్గాలను ఎదుర్కోవడం సాధ్యమేనని నిరూపించాయి. కార్మికశక్తిని బలహీనపరచడం వంటి పాలకవర్గం కుట్రలు చివరికి విజయవంతం కాలేదనే విశ్వాసాన్ని సృష్టిస్తున్నాయి. వివిధ విభాగాల స్కీమ్ వర్కర్లు, ముఖ్యంగా అంగన్వాడీ, ఆశా, మధ్యాహ్నభోజన పథకం కార్మికులు రాష్ట్ర, అఖిల భారత స్థాయిలో.. నిరంతరం దృఢమైన పోరాటాలు చేస్తూ అనేక విజయాలు సాధించారు.

సమానత్వం ద్వారానే సాధికారత

మనదేశంలో శ్రామిక మహిళల సంఖ్య ఇటీవల కాలంలో ఎంతో పెరుగుతోంది. కానీ మొత్తం శ్రామిక మహిళల శక్తి పాల్గొనే రేటు సుమారుగా 25% నుండి 30% మధ్యే ఉంటుంది. ఇది ప్రపంచ సగటుతో పోల్చితే తక్కువే. వ్యవసాయ రంగంలో 55-60 శాతం, ఉద్యోగ, సేవా రంగాలలో సుమారు 20 శాతం, తయారీ పరిశ్రమలలో 10 శాతం వరకు పనిచేస్తున్నారు. అదే పనికి పురుషులతో పోలిస్తే తక్కువ వేతనాలు, పని ప్రదేశంలో లైంగిక వేధింపులు, అసురక్షిత పని ప్రదేశాలు, అత్యధిక పని గంటలు, విశ్రాంతి లేకపోవడం జరుగుతుంది. దీనివలన ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు. అంతేకాకుండా నైపుణ్య శిక్షణ లేకపోవడం, అవిద్య వంటి సమస్యలు అదనం. ఇంటిచాకిరి ఊడా మహిళల మీదే ఎక్కువ. వెరసి ఇవన్నీ వారి పని సామర్థ్యాన్ని తగ్గిస్తున్నాయి. శ్రామిక మహిళలకు ప్రత్యేకంగా ఉన్న చట్టాలే తక్కువ కాగా, ప్రసూతి చట్టం, సమాన పనికి సమాన వేతన చట్టం, లైంగిక వేధింపుల నిరోధక చట్టం వంటివి ప్రభుత్వ సంస్థలతో సహా అనేకచోట్ల అమలుకావడం లేదు. దీనికి తోడు రాత్రి వేళల్లో కూడా పనిచేసేలా చట్ట సవరణలు కూడా ప్రభుత్వం చేసింది. వ్యవసాయం, స్వయం ఉపాధి రంగాలలో పనిచేస్తున్న మహిళలకు అసలు ఏ చట్టాలూ వర్తిచడం లేదు. దీనికి తోడు మన దేశంలో సామాజిక వివక్షత, లింగ అసమానతలు ఎలాగూ ఉన్నాయి. గౌరవ వేతనం పేరున కోటి మందికి పైగా ఉన్న స్కీం వర్కర్ల నిలువు దోపిడీ కొనసాగుతూనే ఉంది. దేశ సంపద సృష్టిలో ప్రత్యక్ష పాత్ర నిర్వహిస్తున్న శ్రామిక మహిళల పట్ల వివక్షత దేశానికే అనర్థం. వీరి సమస్యల పరిష్కారం, సమానత్వం సాధించకుండా సాధికారత పేరున ఎన్ని ఉపన్యాసాలు ఇచ్చినా నిరుపయోగమే. ప్రభుత్వం నుండి సరైన ప్రోత్సాహంతో పని ప్రదేశాల్లో సురక్షిత వాతావరణం, సమాన వేతనాలు, ప్రత్యేక సెలవులు, చట్టాల వర్తింపు, వాటి పటిష్ట అమలు, సామాజిక అవగాహన వంటివి కల్పించాలి.

కర్తవ్యాలు..

సంపదను కొద్దిమందికి దోచిపెట్టే మోడీ ప్రభుత్వ విధానాలను ప్రతిఘటించాలి. శ్రామికవర్గం రోజువారీ సమస్యలపై పోరాటం కొనసాగిస్తూనే, పెట్టుబడిదారీ వ్యవస్థ యొక్క డొల్లతనాన్ని బహిర్గతం చేయాలి. బలమైన కార్మిక, కర్షక ఐక్యతను నిర్మించడం ద్వారా ప్రభుత్వ విధానాలను మార్చేలా, ప్రత్యామ్నాయ విధానాల కోసం శ్రామికవర్గం పునరంకితం కావాలి. ప్రజాస్వామ్యం, లౌకికవాదాన్ని కాపాడుకోవడంలో విస్తృత ఐక్య ఉద్యమాలను నిర్మించాలి. దోపిడీ లేని ప్రత్యామ్నాయ సమాజాన్ని స్థాపించడం లో కార్మికవర్గం పాత్ర గురించి విస్తృత స్థాయిలో అవగాహన, చైతన్యం కల్పించాలి. సామ్రాజ్యవాదాన్ని అంతమొందించడం, శ్రామికవర్గ అంతర్జాతీయవాదం పెంపొందించడం వంటి లక్ష్యాలతో మన దేశంలో మెరుగైన సమాజం కోసం శ్రామికవర్గం ముందుకు కదలాలి. హక్కులు, ఐక్యత కాపాడుకుంటూ ముందుకు, ముమ్ముందుకు కొనసాగుదాం.. మేడే వర్ధిల్లాలి!








# వడ్డీ వ్యాపారి పై కేసు నమోదు - అదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి.

**జైనథ్ పోలీస్ స్టేషన్లో రెండు కేసులు నమోదు**

**రైతుల వద్ద అధిక వడ్డీ వసూలు చేసి, భూమిని రాయించుకున్న వడ్డీ వ్యాపారీ.**

**అధిక వడ్డీ వసూలు చేసే వ్యాపారులపై కఠిన చర్యలు తప్పవు.**





**అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి**

అమాయక ప్రజలు, రైతుల వద్ద అధిక వడ్డీ వసూలు చేస్తూ వారి భూములను వడ్డీ పేరుతో రాయించుకుంటున్న వడ్డీ వ్యాపారిపై ఆదిలాబాద్ జిల్లా జైనథ్ పోలీస్ స్టేషన్ నందు రెండు కేసులు నమోదు చేయడం జరిగిందని ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి తెలియజేశారు. వివరాలలో జైనథ్ మండలం రైతు గోస్కుల నరసయ్య ఫిర్యాదు మేరకు కేదార్పూర్ గ్రామానికి చెందిన బోయర్ రమేష్ 2011 సంవత్సరంలో 25 శాతానికి వడ్డీ కి మూడు లక్షలు డబ్బులు ఇచ్చి తన 1.36 ఎకరాల భూమిని తన తమ్ముడు గజానన్ పేరుపై రాయించుకున్నాడని 2013 సంవత్సరంలో బాధితుడు 2 లక్షల రూపాయలు మరియు 2017 సంవత్సరంలో రెండు లక్షల రూపాయలు చెల్లించిన తిరిగి తన భూమిని తనకు ఇచ్చేయాలని చెప్పినా నిరాకరించడం జరగడంతో బాధితుని ఫిర్యాదు మేరకు క్రైమ్ నెంబర్ 97/25 తో అండర్ సెక్షన్ 318 (4) బి ఎన్ ఎస్ తో కేసు నమోదు చేయడం జరిగిందని, అతనిని అదుపులోకి తీసుకోవడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా అతని ఇంటి వద్ద తనిఖీ చేయగా అతని వద్ద సంతకం చేసిన రెండు ఖాళీ బ్యాంకు చెక్కులు, 32 సేల్ డీడ్లు, రెండు ధరణి సేల్ డీడు, 31 ఫిక్స్ డిపాజిట్ పత్రాలు స్వాధీనం చేసుకోవడం జరిగిందని, వాటి విలువ దాదాపు ఒక కోటి 55 లక్షల వరకు ఉంటుందని తెలిపారు. దీనిపై ఇతనిపై క్రైమ్ నెంబర్ 98/25తో సెక్షన్ 3(5)(b) మనీ లెండర్స్ యాక్ట్ తెలంగాణ తో కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. తదుపరి దర్యాప్తు కొనసాగుతుందని వడ్డీ పేరుతో భూములను రాయించుకుంటున్న వడ్డీ వ్యాపారులకు రైతులు మోడిగేజ్ చేయాలని సూచించారు. లైసెన్సు లేనటువంటి అనధికారికంగా వడ్డీలు ఇచ్చేటువంటి వ్యాపారుల వద్ద వడ్డీలు తీసుకోకుండా ఉండటం ఉత్తమ లక్షణం అని తెలిపారు. అధిక వడ్డీ వసూలు చేసే వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జైనథ్ సిఐ డి సాయినాథ్ ఎస్సై వి పురుషోత్తం పాల్గొన్నారు.

**అక్షయ తృతీయ అమృత్ తెలంగాణ తెలుగు దినపత్రిక వార్షికోత్సవ శుభాకాంక్షలు**

**ముధోల్ మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బోస్లే నారాయణ రావు పటేల్,**



రాష్ట్ర ప్రజలకు అమృత్ తెలంగాణ పాఠకులకు అక్షయ తృతీయ శుభాకాంక్షలు
రాష్ట్ర ప్రజలందరికీ మంచి జరగాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నాను
ప్రారంభించిన అనతి కాలంలోనే ప్రజల హృదయాలను గెలుచుకున్న అమృత్ తెలంగాణ
మరింత ముందుకు వెళ్లాలని మీ ఆశీర్వాదం ఉండాలని కోరుకుంటున్నాం

# ధరణితో బాధపడ్డ రైతులకు న్యాయం చేయడమే తెలంగాణ ప్రజా ప్రభుత్వ లక్ష్యం -తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి



ప్రజలతో మాట్లాడుతున్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి దృశ్యం

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : తెలంగాణ ప్రభుత్వం రెవెన్యూ శాఖ "భూ భారతి – ఆర్. ఓ. ఆర్" చట్టం పై అవగాహన సదస్సులో భాగంగా నేడు జిల్లా కలెక్టర్ శ్రీ రాజర్షి షా ఆధ్వర్యంలో మావల లోని రైతువేదుకలో అవగాహన సదస్సును నిర్వహించారు. కార్యక్రమంలో "భూ భారతి – ఆర్. ఓ. ఆర్" చట్టం పై, పోర్టల్ పై అవగాహన కల్పించడం జరిగింది. కార్యక్రమానికి ఎమ్మెల్యే పాయల్ శంకర్ , డిసిసిబి చైర్మన్ అడ్డి భోజారెడ్డి , జిల్లా జాయింట్ కలెక్టర్, ఆర్డీవో, ఎమ్మార్వో, ఎంపిడివో, అగ్రికల్చర్ ఏవో,ఇతర మండల అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి రైతుల సమస్యలను, భూ భారతిపై ఉన్న సందేహాలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. శ్రీకాంత్ రెడ్డి వెంట పలువురు రైతులు, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ నాయకులు అట్ల గోవర్ధన్ రెడ్డి , రహీం ఖాన్ , నవీన్ రెడ్డి , నాగ రాజు ,భూపెల్లి శ్రీధర్ , ప్రభాకర్ , స్వామి, కుదురుపాక సురేష్ , రాజేందర్ , గౌతం , అశోక్ ,లస్మన్న , దినేష్ , అక్షయ్ తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ..

ధరణితో బాధపడ్డ రైతులకు న్యాయం చేయడమే లక్ష్యంగా ప్రజాప్రభుత్వం తీసుకువచ్చిన భూభారతి చట్టం అమలు చేయడం జరుగుతోందని అన్నారు. భూములకు సంబంధించి శాశ్వత పరిష్కారం చూపించాలన్న ఉద్దేశంతో భూ భారతి చట్టం, పోర్టల్ తెచ్చామని అన్నారు. రైతులను మోసం చేయడానికే గత బీఆర్ఎస్ సర్కార్ ధరణి పోర్టల్ తెచ్చిందని, పేదలకు ఇచ్చిన భూములను సైతం ధరణి పేరుతో కొల్లగొట్టిందని ఆరోపించారు. ధరణి పేరుతో రైతులను, సామాన్యులను కోర్టుల చుట్టూ, ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ చెప్పులు అరిగేదాకా తిప్పిందని, 20 లక్షల ఎకరాలను ప్రొహిబిటెడ్ లిస్టులో పెట్టడం వల్ల సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కున్నారని అన్నారు. సాదా బైనామాలతో పాటు ఇతర ఏ సమస్య ఉన్న పరిష్కరిస్తామని తెలిపారు. పేర్లు, సర్వే నంబర్లు, ఎకరాలు తప్పు పడినా గతంలో కార్యాలయాలు చుట్టూ తిరిగిన పనులు కాలేదని, ఆ సమస్యలు ప్రస్తుత చట్టం ద్వారా పరిష్కరిస్తామని తెలిపారు. ఒక్క రూపాయి చెల్లించకుండా రైతులు నేరుగా MRO, ఆర్డీవో, కలెక్టర్ల ద్వారా భూ సమస్యలు పరిష్కరించుకోవచ్చని సూచించారు. మే 1 నుంచి ప్రతి రెవెన్యూ గ్రామాలకు అధికారులు వచ్చి రైతుల నుండి దరఖాస్తులు స్వీకరించి పరిష్కరిస్తారని తెలిపారు. భూభారతి కింద భూముల వివరాలను డిజిటలైజేషన్ చేస్తామని, దీంతో భవిష్యత్‌లో రైతులకు భూ సమస్యలు, వివాదాలు రావన్నారు. ఈ పోర్టల్‌పై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలని కోరారు.

# బిర్జును పరిశీలించిన శాసనసభ్యులు పాయల్ శంకర్



కూల్చి వేస్తున్న దృశ్యం



కంపెనీ ప్రతినిధులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పాయల్ శంకర్

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా జైనథ్ మండలం తర్నం వద్దనున్న పాత వంతెను నేషనల్ హైవే అధికారులు ఆదివారం కూల్చివేశారు. 2023 సంవత్సరంలో వర్షాలకు తర్నం వంతెన దెబ్బతిన్నది. అదే స్థానంలో కొత్త బ్రిడ్జి నిర్మాణం చేయడం కోసం పాత వంతెను బ్లాస్టింగ్ ద్వారా కూల్చివేశారు. ఈ ప్రక్రియను ఎమ్మెల్యే పాయల్ శంకర్ స్వయంగా పరిశీలించారు. త్వరగా వంతెన పనులు పూర్తిచేసి ప్రజల ఇబ్బందులు దూరం చేస్తామని పేర్కొన్నారు. డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, (R&B) NH నిర్మల్ సబ్ డివిజన్ అధికారులు. తదితరులు పాల్గొన్నారు











Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com